క్లుప్తంగా

హామీలు అమలు చేయాలి

హుజూర్‌నగర్ : కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఇచ్చిన హామీలను అమలు చేయాలని బీజేపీ పట్టణ అధ్యక్షుడు అంబళ్ల నరేష్ గౌడ్ డిమాండ్ చేశారు. శుక్రవారం పార్టీ పట్టణ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రస్తుతం నిర్వహించే వార్డు, గ్రామ సభలు ప్రజల దృష్టి మళ్లించడానికే అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ మాజీ అధ్యక్షులు ఇంటి రవి, నాయకులు కొండ హరీష్, గుండా గోపి, ఎస్ రాంబాబు, బత్తుల ఉపేందర్, హరీష్, పి గోపి పాల్గొన్నారు.

డ్రైవర్లకు సన్మానం



నేరేడుచర్లలో డ్రైవర్లను సన్మానిస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు

నేరేడుచర్ల: నేరేడుచర్ల లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం తెలంగాణ రాష్ట్ర డ్రైవర్ల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా కోదాడ డిపో ఆర్టీసీ డ్రైవర్ దరిపల్లి సైదులు, ఎండీ ఖాజామీయా, ప్రసాద్‌రావు, ధర్మేంద్ర, రాంబాబులను సత్కరించారు. కార్యక్రమంలో క్లబ్ జోన్ చైర్మన్ చల్లా ప్రభాకర్‌రెడ్డి, కోశాధికారి ఎస్‌కే యూసుఫ్, సభ్యులు సైదిరెడ్డి, సత్యనారాయణ, సుంకరి క్రాంతికుమార్, చిత్రం విశ్వనాథం, వెంకట్‌రెడ్డి, నాగేశ్వర్‌రావు, చిలకరాజు శ్రీను, కోదాడ డిపో కంట్రోలర్ వజ్రం శ్రీనివాస్‌రావు తదితరులున్నారు.

లక్ష డప్పులు, వెయ్యిగొంతుల సభను విజయవంతం చేద్దాం



సంఘీభావం తెలుపుతున్న మాదిగ జర్నలిస్టులు

కోదాడరూరల్ : ఎస్సీల ఏబీసీడీ వర్గీకరణపై వచ్చే నెల 7న హైదరాబాద్‌లో నిర్వహించతలపెట్టిన లక్ష డప్పులు–వెయ్యిగొంతుల సభను విజయవంతం చేసేందుకు మాదిగ జర్నలిస్టులు భారీ సంఖ్యలో తరలిరావాలని మాదిగ జర్నలిస్టుల ఫోరం జాతీయ అధ్యక్షుడు దాస్ మాతంగి పిలుపునిచ్చారు. శుక్రవారం పట్టణంలోని ఎంఎస్ కళాశాలలో నిర్వహించిన మాదిగ జర్నలిస్టుల ఫోరం సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. వర్గీకరణ అమలుకై జరిగే ప్రజాపోరుకు మాదిగ జర్నలిస్టుల సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు. సంఘ రాష్ట్ర నాయకుడు పడిశాల రఘు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జాతీయ ఇన్‌చార్జ్ లక్ష్మణ్, ఎండబ్ల్యూజేయూ రాష్ట్ర కన్వీనర్ అశోక్, రాష్ట్ర అధ్యక్షుడు రమేష్, రవీందర్, బంకా వెంకటరత్నం, నాగరాజు, శ్రీకాంత్, శేఖర్, లక్ష్మీనారాయణ, బాబు, మహేష్ పాల్గొన్నారు.

మంత్రి సహకారంతో గ్రామాల్లో అభివృద్ధి



యాతవాకిళ్లలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలిస్తున్న కాంగ్రెస్ నాయకులు

మఠంపల్లి : గ్రామాల్లో రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి సహకారంతో అభివృద్ధి పనులకు కృషి చేస్తున్నట్లు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ పనులకు కృషి చేస్తున్నట్లు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కుక్కల నాగరాజు అన్నారు. శుక్రవారం మఠంపల్లి మండలంలోని యాతవాకిల్లలో మంత్రి సహకారంతో మంజూరైన ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిదులు రూ.5లక్షలతో చేపట్టిన సీసీరోడ్డు పనులు పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గ్రామకాంగ్రెస్ అధ్యక్షుడు గడ్డం వీరయ్య యాదవ్, నాయకులు చిన్న సైదులు, శ్రీను, శ్రీరాములు, బాలయేసు, గోపి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

పథకాల్లో సవరణ చేయాలి



నల్లబ్యాడ్జీలతో విధులకు హాజరైన కార్మికులు

భానుపురి : కేంద్ర విద్యుత్ బస్సుల పథకాల్లో సవరణలు చేసి నిధులు, సబ్సిడీలు ఇవ్వాలని స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రీజియన్ కార్యదర్శి బత్తుల సుధాకర్, స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ డిపో కార్యదర్శి రవికుమార్ అన్నారు. విద్యుత్ బస్సుల విధానంలో మార్పులు చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఎస్‌డబ్ల్యూఎఫ్ డిపో కార్యదర్శి ఉప్పు లక్ష్మయ్య, నాయకులు శ్రీకంఠం, శ్రీనివాస్ రెడ్డి, సత్తయ్య, యాదగిరి, ప్రకాష్, ప్రవీణ్, ఉప్పలమ్మ, లోకేశ్వరి, రజిత, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు



అనంతగిరి : చనుపల్లి గ్రామసభ వద్ద పరిస్థితులను తెలుసుకుంటున్న సీఐ రజితరెడ్డి



మునగాల : గ్రామ సభలో అధికారులతో వాగ్వాదం చేస్తున్న ఉపాధి కూలీలు



మఠంపల్లి : మాట్లాడుతున్న మండల ప్రత్యేక అధికారి రవినాయక్

హుజూర్‌నగర్‌రూరల్ : అర్హులైన ప్రతిఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తామని డీఎల్‌పీఓ యాదగిరి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని లక్కవరం, మట్రిగూడెం గ్రామాలలో నిర్వహించిన ప్రజా పాలన గ్రామసభలో ఇన్‌చార్జ్ ఎంపీడీఓ లావణ్యతో కలిసి ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ నెల 26నుంచి రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన వారికి ఇవ్వనున్న ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, నూతన రేషన్‌కార్డుల జాబితాలో పేర్లు రానివారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ప్రస్తుతం ఉన్న జాబితాను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తామన్నారు. అర్హులై ఉండి పేర్లు నమోదు కాని వారు స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలోని ప్రజా పాలన సేవా కేంద్రంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కార్యదర్శి గిరిజాకుమారి, ఎన్‌డీసీఎంసీ డైరెక్టర్ దొంగరి వెంకటేశ్వర్లు, అధికారులు, గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

పేదలకు సంక్షేమ పథకాలు అందించాలి

మునగాల : తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు సంక్షేమ పథకాలను అర్హులైన నిరుపేదలకు అందించేందుకు అధికారులు చర్యలు చేపట్టాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు ములకలపల్లి రాములు డిమాండ్ చేశారు. శుక్రవారం మండలంలోని కొక్కిరేణిలో నిర్వహించిన గ్రామసభలో పాల్గొన్న తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. ప్రజాపాలన సభలో కేవలం లబ్ధిదారులు గతంలో చేసుకున్న దరఖాస్తుల జాబితాను మాత్రమే చదివి వినిపించారని, కేవలం ప్రభుత్వం ప్రచార ఆర్భాటమే తప్ప పథకాల అమలుపై శ్రద్ధలేదని విమర్శించారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా నాయకులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు, జిల్లా కమిటీ సభ్యులు వట్టెపు సైదులు, గ్రామశాఖ కార్యదర్శి నందిగామ సైదులు, నాయకులు పాల్గొన్నారు. కాగా మండల కేంద్రంలో నిర్వహించిన గ్రామసభలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు దేవరం వెంకటరెడ్డి అర్హులైన పేదలకు సంక్షేమ పథకాలు అందించాలి తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు.

అర్హులైన ప్రతిఒక్కరికీ..

అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలు అందుతాయని తహసీల్దార్, మునగాల గ్రామపంచాయితీ ప్రత్యేక అధికారి వి.ఆంజనేయులు తెలిపారు. గురువారం మునగాలలో ఏర్పాటు చేసిన గ్రామసభలో మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీడీఓ కె.రమేష్‌దీనదయాళ్, ఏపీఓ శైలజ, వ్యవసాయ అధికారి బి.రాజు, విస్తరణ అధికారి రమ్యతేజ, ఆర్‌ఐ రామారావు, ఫీల్డు అసిస్టెంట్ కృష్ణవేణి, అధికారులు పాల్గొన్నారు.

అధికారులతో ఉపాధి కూలీల వాగ్వాదం

ప్రభుత్వ పథకాలపై మునగాల గ్రామపంచాయితీ ఆవరణలో శుక్రవారం గ్రామసభ నిర్వహించారు. జాబితాలో పేర్లు లేకపోవంతో కొంతమంది ఉపాధికూలీలతోపాటు సీపీఎం, బీఆర్‌ఎస్‌ల నాయకులు అధికారులను నిలదీశారు.

గరిడేపల్లి : అర్హులైన పేద ప్రజలకు లబ్ధిచేకూర్చేందుకే గ్రామ సభలు నిర్వహిస్తున్నట్టులతహసీల్దార్ కవిత అన్నారు. శుక్రవారం మండలంలోని శీత్లాతండాలో నిర్వహించిన గ్రామసభలో పాల్గొని మాట్లాడారు. ముసాయిదా జాబితా లిస్టును వినిపించారు.

మళ్లీ దరఖాస్తు చేసుకోండి

హుజూర్‌నగర్ : జాబితాలో పేర్లు లేనివారు మళ్లీ దరఖాస్తు చేసుకోవాలి మున్సిపల్ చైర్‌పర్సన్ గెల్లి అర్చనరవి, మున్సిపల్ వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి, కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. శుక్రవారం పట్టణంలోని 21 నుంచి 28వ వార్డులలో సభలను నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ సంక్షేమ పథకాల లబ్ధిదారుల జాబితాను అధికారులు చదివి వినిపించారు. ఈ కార్యక్రమాలలో ఆయా వార్డుల కౌన్సిలర్లు, మున్సిపల్, వ్యవసాయ శాఖల అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక

నేరేడుచర్ల: సంక్షేమ పథకాలకు పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక చేస్తామని మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాశ్ అన్నారు. శుక్రవారం నేరేడుచర్లలోని 7, 9, 14, 15 వార్డుల్లో నిర్వహించిన వార్డు సభల్లో ఆయన మాట్లాడారు. మండలంలోని బక్కయ్యగూడెం, ముకుందాపురం రోళ్లవారిగూడెం, వైకుంఠాపురం, ఎల్లారంలలో జరిగిన గ్రామ సభల్లో రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా లబ్ధిదారుల పేర్లు చదివి వినిపించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అలక సరిత, కౌన్సిలర్లు కొణతం చిన వెంకట్‌రెడ్డి, రణపంగ నాగయ్య, చందమళ్ల జయబాబు, బానోతు లలిత, వేమూరి నారాయణ నాగవేణి, సులోచన, మున్సిపల్ కమిషనర్ యడవల్లి అశోక్‌రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తాళ్ల సురేష్‌రెడ్డి, సోమప్ప దేవాలయ కమిటీ చైర్మన్ చిత్తనూరి సత్యనారాయణ, ఆకారపు వెంకటేశ్వర్లు, పాండు నాయక్, శ్రీనివాస్‌రావు, తహసీల్దార్ సైదులు, ఎంపీడీఓ సోమ సుందర్‌రెడ్డి, హరిసింగ్, వ్యవసాయ అధికారి జావిద్, ఆర్‌ఐ నరసయ్య ఉన్నారు.

గ్రామసభలో గందరగోళం

అనంతగిరి : చనుపల్లి, మొగలాయికోట, కొత్తగూడెం, గొండ్రియాల గ్రామాలలో శుక్రవారం అధికారులు గ్రామసభలు నిర్వహించారు. లబ్ధిదారుల పేర్లు చదవి వినిపించారు. చనుపల్లి మినహా అన్ని గ్రామ సభల్లోనూ గందరగోళం నెలకొన్నది.

పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

మఠంపల్లి : ప్రభుత్వం అందిస్తున్న పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని మండల స్పెషల్ ఆఫీసర్ రవినాయక్ కోరారు. శుక్రవారం ఆయన మఠంపల్లి మండలంలోని కిందితండా గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన గ్రామ సభలో మాట్లాడారు. అదేవిదంగా మఠంపల్లి, పెదవీడు, వరదాపురం, చెన్నాయిపాలెం, సుల్తాన్‌పూర్‌తండా, మట్టపల్లి ,గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో తహసీల్దార్ మంగా రాథోడ్, ఎంపీడీఓ శ్రీనివాస్, ఏంపీఓ డినరేష్, ఏఓ శ్రీనివాస్, మాజీ సర్పంచ్‌లు ఆదూరిస్రవంతి కిషోర్‌రెడ్డి, భూక్యానాగునాయక్, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిపై ఉత్తమ్ చెప్పేవన్నీ ఉత్తమాటలే

● మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య



మాట్లాడుతున్న బొల్లం మల్లయ్య యాదవ్

కోదాడ : కోదాడ నియోజకవర్గ అభివృద్ధిపై మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చెప్పేవన్నీ ఉత్తమాటలేనని మాజీ శాసనసభ్యుడు బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. శుక్రవారం కోదాడలోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ జరిగిందని మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, ఉత్తమ్‌కుమార్‌రెడ్డిలు కోదాడలో గురువారం అబద్ధాలు చెప్పారని అన్నారు. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో కోదాడ మున్సిపాలిటీ అభివృద్ధి పథంలో ఉండగా, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత మురికి కూపంగా మారిందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల తిరుగుబాటు మొదలైందని, ఆ విషయం గ్రామసభల్లో తెలుస్తోందని అన్నారు. ఈ సమావేశంలో బీఆర్‌ఎస్ నాయకులు ఎస్‌కే. నయీం, సుంకర అజయ్‌కుమార్, పల్లా నర్సిరెడ్డి, భూపాల్‌రెడ్డి, శివాజీ, జానకిరామాచారి, చలిగంటి వెంకట్, ఇమ్రాన్‌ఖాన్, శెట్టి సురేష్, తాళ్ల శ్రీనివాస్, అబ్బు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ నూతన కమిటీ ఎన్నిక



ఎన్నికైన కమిటీకి నియామక పత్రం అందజేస్తున్న కనకయ్య

మునగాల : మండలంలోని కోదండరామాపురంలో శుక్రవారం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు గుడిపాటి కనకయ్య ఆధ్వర్యంలో గ్రామశాఖ కమిటీని ఎన్నుకున్నారు. గ్రామ నూతన అధ్యక్షుడిగా గుండెపంగు వీరబాబు మాదిగ, ఉపాధ్యక్షుడిగా గుండెపంగు తిరపయ్య మాదిగ, ప్రధాన కార్యదర్శిగా గుండెపంగు వెంకట్ మాదిగ, కార్యదర్శిగా గుండెపంగు శ్రీనివాస్ మాదిగ, కోశాధికారిగా గుండెపంగు పరుశరాములు మాదిగ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా కనయ్య మాట్లాడుతూ.. మంద కృష్ణ మాదిగ ఆదేశానుసారం వేయి గొంతులు, లక్ష డప్పుల కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు నూతన కమిటీ కృషిచేయాలన్నారు. కార్యక్రమంలో మండల శాఖ ఉపాధ్యక్షుడు గద్దల అశోక్ మాదిగ, ఆకుపాముల గ్రామశాఖ అధ్యక్షుడు తాళ్లపాక వీరబాబు, గ్రామశాఖ మాజీ అధ్యక్షుడు పులిపాటి శ్రీనుమాదిగ, ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఉన్నత చదువులు, అవకాశాలపై అవగాహన



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఇండియన్ లిటరసీ టీమ్ సభ్యులు

మునగాల : తెలంగాణ ఆదర్శ పాఠశాలలో శుక్రవారం ఇండియా లిటరసీ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో పదోతరగతి విద్యార్థులకు ఉన్నత చదువులు–వివిధ కోర్సులు–అవకాశాలు అనే అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సదస్సులో ఇండియన్ లిటరసీ ప్రాజెక్ట్ టీమ్ లీడర్ వాసుదేవరావు, కేరియర్ గైడర్ సిరికొండ అజయ్‌కుమార్ పాల్గొని మాట్లాడారు. పదోతరగతి అనంతరం విద్యార్థులు అనుసరించాల్సిన పలు అంశాలను వివరించారు. పదోతరగతి తర్వాత ఏమిటీ అనే సందేహంతో ఉండే ప్రతి విద్యార్థికి ఒక దిశా, నిర్దేశం చేసేలా అవగాహన కల్పించారు. విద్యార్థులకు ఎల్లవేళలా అందుబాటులో ఉండేందుకు డిజిటల్ రిసోర్స్ అయిన చాట్‌టోల్ నంబర్, హెల్ప్‌లైన్ నంబర్‌తో వెబ్‌సైట్‌ను ఉపయోగించి కేరియర్‌పై మరింత అవగాహన పెంపొందించుకోవడానికి ఈ ప్రోగ్రాం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బూర సైదయ్యగౌడ్, ఉపాధ్యాయులు, హెల్త్ సూపర్‌వైజర్, విద్యార్థులు పాల్గొన్నారు.

పత్రికల పాత్ర కీలకం



జర్నలిస్ట్ యూనియన్ డైరీ ఆవిష్కరిస్తున్న మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

హుజూర్‌నగర్ : ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయడంలో పత్రికల పాత్ర కీలకమని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి అన్నారు. శుక్రవారం హుజూర్‌నగర్‌లోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో టీయూడబ్ల్యూజే యూనియన్ డైరీ ఆవిష్కరించి మాట్లాడారు. ప్రజాస్వామ్యంలో పత్రికలు ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా పనిచేయాలన్నారు. జర్నలిస్టుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, జర్నలిస్టులకు ఇచ్చిన హామీలు కూడా అమలు చేస్తామని ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షులు నాగేశ్వర రావు, యూనియన్ ప్రతినిధులు శ్రీనివాసచారి, జానీపాషా, నరేందర్, ఆర్‌పీ గౌడ్, రామకష్ణ, వెంకటరెడ్డి, తదితరులు పాల్గొన్నారు. అనంతరం తెలంగాణ పంచాయతీ రాజ్ మినిస్టీరియల్ ఉద్యోగ సంఘం జిల్లా శాఖ నూతన డైరీ, క్యాలెండర్‌ను మంత్రి ఉత్తమ్ ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఆ సంఘ నాయకులు పి శ్రీధర్ నాయుడు, రణధీర్‌రెడ్డి, మణి కుమార్, శ్రీనివాస్ రావు, ప్రసాద్, వరుణ్ కుమార్, భద్రయ్య, శ్రీకాంత్, రామచంద్రారెడ్డి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాలకు కంప్యూటర్లు, ప్రింటర్లు



హుజూర్‌నగర్ : కళాశాలకు వచ్చిన కంప్యూటర్‌తో ప్రిన్సిపాల్, అధ్యాపకులు

హుజూర్‌నగర్ : హుజూర్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు ఏడు కంప్యూటర్లు, మూడు ప్రింటర్లు వచ్చినట్లు శుక్రవారం అందజేసినట్లు ప్రిన్సిపాల్ సోమపంగు రామారావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో అప్పటి ఎంపీ ఉత్తమ్ కుమార్‌రెడ్డి ఇచ్చిన హామీ మేరకు ఎంపీ నిధులతో వీటిని సమకూర్చినట్లు తెలిపారు. కంప్యూటర్లు, ప్రింటర్లు సమకూరేందుకు సహకరించిన అప్పటి ఎంపీ, ప్రస్తుత మంత్రి ఉత్తమ్‌కు అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది కతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.



జాన్‌పహాడ్ దర్గా వద్ద వాహనాల పార్కింగ్



దర్గా వద్ద ఏర్పాటు చేసిన ప్రత్యేక వైద్యశిబిరం



చిన్నారుల సందడి

బాలికల రక్షణకు అనేక చట్టాలు



హుజూర్‌నగర్ : న్యాయవిజ్ఞాన సదస్సులో మాట్లాడుతున్న జడ్జి మారుతి ప్రసాద్

హుజూర్‌నగర్ : బాలికల రక్షణ కొరకు అనేక చట్టాలు ఉన్నాయని జూనియర్ సివిల్ జడ్జి మారుతి ప్రసాద్ అన్నారు. శుక్రవారం హుజూర్‌నగర్‌లోని మైనార్టీ గురుకుల కళాశాలలో నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సులో ఆయన విద్యార్థినులనుద్దేశించి మాట్లాడారు. బాలికల రక్షణ కొరకు బాల్య వివాహ నిరోధక చట్టం, వరకట్న వేధింపుల నిరోధక చట్టం , పోక్సో చట్టం లాంటి అనేక చట్టాలు అమలులో ఉన్నాయని తెలిపారు. వాటి ద్వారా బాలికలకు అనేక హక్కులు ప్రయోజనాలు లభించాయని పేర్కొన్నారు. మైనర్ బాలికలపై లైంగిక దాడికి పాల్పడితే యావజ్జీవ కారాగార శిక్ష మరణశిక్ష లాంటి కఠినమైన శిక్షలు ఉన్నాయని ఆయన తెలిపారు. చట్టం ప్రకారం లింగ వివక్ష నేరమని, గర్భస్థ శిశువు మగ లేక ఆడ అని నిర్ధారించకూడదన్నారు. అటువంటి చర్యలకు పాల్పడిన వారు శిక్షార్హులని ఆయన పేర్కొన్నారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 15 ప్రకారం లింగ వివక్ష చూపకూడదన్నారు. గతంలో మహిళలపై అనేక ఆంక్షలు ఉండేవని అక్షరాస్యత మూలంగా ఇప్పుడు అవి తగ్గటం సంతోషకరమన్నారు. సీనియర్ న్యాయవాది కాల్వ శ్రీనివాసరావు అధ్యక్షతన నిర్వహించిన ఈ సదస్సులో ఏజీపీలు రేణుకా దేవి, సురేష్ కుమార్, న్యాయవాదులు ఎమ్మెస్ రాఘవరావు, రామలక్ష్మా రెడ్డి, యాదగిరి, నాగేష్ రాథోడ్, రమణారెడ్డి, అంజయ్య, శంకర్, ప్రదీప్తి, సంధ్య, దీపిక, శ్రీను నాయక్, కళాశాల ప్రిన్సిపల్ రెహానా బేగం, చైల్డ్ వెల్ఫేర్ శాఖ అధికారులు సాయి, వంశీ తదితరులు బాలికలకు వివిధ చట్టాల పట్ల అవగాహన కల్పించారు. కార్యక్రమంలో న్యాయశాఖ సిబ్బంది, ఉపాధ్యాయ అధ్యాపక ఆధ్యాపకేతర సిబ్బంది, పారా లీగల్ వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన పెంచుకోవాలి



మాట్లాడుతున్న జడ్జి సురేష్

కోదాడరూరల్ : విద్యార్థినులు పాఠశాల స్థాయి నుంచే చట్టాలపై అవగాహన పెంచుకోవాలని కోదాడ సీనియర్ సివిల్ జడ్జి, మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ కె.సురేష్ అన్నారు. జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా శుక్రవారం కోదాడ పట్టణంలోని బాలికల జెడ్పీ ఉన్నత పాఠశాలలో మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థినులకు చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించి మాట్లాడారు. విద్యార్థులు విద్యాహక్కు చట్టంతోపాటు తమ రక్షణ కోసం ప్రభుత్వం రూపొందించిన చట్టాలను తెలుసుకోవాలన్నారు. విద్యార్థులు న్యాయసూత్రాలను తెలుసుకొని సమాజంలో మంచి పౌరులుగా గుర్తింపు తెచ్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ చిత్తలూరి సత్యనారాయణ, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్‌ఆర్‌కే మూర్తి, గట్ల నర్సింహారావు, చింతకుంట్ల రాంరెడ్డి, సిలివేరు వెంకటేశ్వర్లు, ఎస్‌ఐ రంజిత్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



స్వపరిపాలన దినోత్సవంలో పాల్గొన్న విద్యార్థులు

హుజూర్‌నగర్ : స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో శుక్రవారం జాతీయ బాలికా దినోత్సవం పురస్కరించుకొని స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సుమారు 70మంది విద్యార్థులు వివిధ సబ్జెక్టుల ఉపాధ్యాయులుగా, 15 మంది అధికారులుగా వ్యవహరించారు. వారిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి పోత్సాహక బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం జయప్రద, ఉపాధ్యాయులు, పీడీ తదితరులు పాల్గొన్నారు.

సమాజంలో మహిళలదే కీలక పాత్ర



మాట్లాడుతున్న వీరవల్లి శ్రీలత

నేరేడుచర్ల: నేడు సమాజంలో మహిళలదే కీలక పాత్ర అని వాసవి క్లబ్ పండుగల సంప్రదాయాల జిల్లా ఇన్‌చార్జ్ వీరవల్లి శ్రీలత అన్నారు. జాతీయ బాలికల దినోత్సవం, బాలికల గౌరవ దినోత్సవంలో భాగంగా శుక్రవారం నేరేడుచర్లలోని శ్రీచైతన్య స్కూల్‌లో వాసవి, వనిత క్లబ్‌ల ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. మహిళలు ఇంటికే పరిమితం కాకుండా అన్ని రంగాల్లో ప్రధాన భూమిక పోషిస్తున్నారన్నారు. కార్యక్రమంలో శ్రీచైతన్య స్కూల్ ప్రిన్సిపాల్ దేవర శెట్టి సత్యనారాయణ, వాసవి క్లబ్ అమ్మకు గౌరవం జిల్లా ఇన్‌చార్జ్ కందిబండ శ్రీనివాస్‌రావు, జోన్ చైర్మన్ గల్లీ లక్ష్మీనర్సింహారావు, ఆర్యవైశ్య సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు గుండా సత్యనారాయణ, వాసవి క్లబ్ అధ్యక్షులు ఈగ శ్రీనివాస్ రావు, ప్రధాన కార్యదర్శి సుమంత్, వనిత క్లబ్ కోశాధికారి చెరుకు కవిత, స్కూల్ సిబ్బంది శైలజ, రమేష్, శ్రీనివాస్‌రావు తదితరులున్నారు.

విద్యాసంస్థల్లో రాజ్యాంగ పీఠిక చదివించాలి



పోస్టుకార్డులను చూపుతున్న డీఎస్పీ నాయకులు

నాగారం : విద్యాసంస్థల్లో భారత రాజ్యాంగ పీఠికను ప్రతిరోజు ప్రార్థన సమయంలో చదివించాలని ధర్మసమాజ్ పార్టీ జిల్లా నాయకుడు పేరాల శ్రీనివాస్ మహరాజ్ అన్నారు. లక్ష పోస్టు కార్డుల ఉద్యమంలో భాగంగా గురువారం మండల పరిధిలోని మామిడిపల్లి గ్రామంలో సీఎం రేవంత్‌రెడ్డికి ఉత్తరాలను పంపించే కార్యక్రమం చేపట్టారు. భారత గణతంత్ర దినోత్సవం రోజున జాతీయ జెండాల వద్ద భారత రాజ్యాంగ గ్రంథాన్ని, దాని రూపశిల్పి డాక్టర్ అంబేద్కర్ చిత్రపటాన్ని ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ నాయకులు పేరాల పెద్ద శ్రీనివాస్, పేరాల సునీత, పేరాల వీరేష్, ఇరుగు సతీష్, కంచనపల్లి దిలీప్, వర్ధం నరసింహ, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

పరీక్ష సామగ్రి పంపిణీ

సూర్యాపేట : జర్నలిస్టులు స్వచ్ఛంద కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని డీఎస్పీ రవి అన్నారు. శుక్రవారం తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ అసోసియేషన్ తృతీయ వార్షికోత్సవంలో భాగంగా సీతారాంపురంలోని ఎంఏ పాఠశాలలో 9వ తరగతి, 10వ తరగతికి చెందిన 100మంది విద్యార్థులకు ఉచితంగా ప్యాడ్లు, పెన్నులు, పెన్సిళ్లు పంపిణీ చేసే కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కందుకూరి యాదగిరి, ప్రధానోపాధ్యాయుడు యాకయ్య, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దూపాటి శ్యాంబాబు పాల్గొన్నారు.

సీపీఐలో చేరిక

భానుపురి : సీపీఐలో వివిధ పార్టీలకు చెందిన పలువురు నాయకులు చేరడం అభినందనీయమని సీపీఐ రాష్ట్ర కమిటీ సభ్యురాలు అనంతుల మల్లేశ్వరి, పట్టణ సీనియర్ కార్యవర్గ సభ్యుడు దంతాల రాంబాబు అన్నారు. శుక్రవారం పట్టణ నూతన సభ్యత్వాల చేరికలో భాగంగా పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో దేశగాని హేమలత, రెడీమల శ్రీనివాస్‌లు పార్టీలో చేరారు.

ఆన్‌లైన్ నమోదు పరిశీలన

అర్వపల్లి : ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ఆన్‌లైన్ ప్రక్రియను శుక్రవారం స్థానిక ఉపాధిహామీ పథకం కార్యాలయంలో డీఆర్‌డీఓ అప్పారావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఆన్‌లైన్ ప్రక్రియలో ఎలాంటి తప్పిదాలు దొర్లకుండా చూడాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో టీఏ యాదమ్మ, సీఓ సుధీర్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి నారాయణమూర్తి, ఫీల్డ్ అసిస్టెంట్లు సుజాత, శైలజ తదితరులు పాల్గొన్నారు.

వార్డు సిబ్బందికి సన్మానం



మున్సిపల్ సిబ్బందికి భోజనం వడ్డిస్తున్న కౌన్సిలర్ వల్దాస్ సౌమ్యజాని

సూర్యాపేటటౌన్ : 23వ వార్డుకు చెందిన మున్సిపల్ అధికారులు, పారిశుద్ధ్య, ఇతర సిబ్బందిని ఆ వార్డు కౌన్సిలర్ వల్దాస్ సౌమ్యజాని శుక్రవారం సన్మానించారు. రాజీవ్‌నగర్ బతుకమ్మ చౌరస్తాలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సిబ్బందిని సన్మానించి దుస్తులు అందజేశారు. వారితో కలిసి భోజనం చేశారు. ఐదేళ్ల పాలనలో తనకు మున్సిపల్ అధికారులు, పారిశుద్ధ్య, ఇతర సిబ్బంది ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి సహకరించారని తెలిపారు.

పీఆర్‌టీయూ డైరీ ఆవిష్కరణ

తుంగతుర్తి : తుంగతుర్తి మండల కేంద్రంలోని ఎమ్మార్సీ కార్యాలయంలో పీఆర్‌టీయూ డైరీ–2025ని మండల విద్యాధికారి బోయిని లింగయ్య శుక్రవారం ఆవిష్కరించారు. అనంతరం తహసీల్దార్ దయానందం, ఎంపీడీఓ శేషుకుమార్, ఎంపీఓ సందీప్‌లకు డైరీలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పీఆర్‌టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు గుజ్జ భాస్కర్, మండల శాఖ అధ్యక్షులు పాటి సుధీర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి పి.చంద్రశేఖర్, శ్రీరాములు, రఘుపతి తదితరులు పాల్గొన్నారు.